# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 25 మే, 2024,
పేజీలు 07


## సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ - కడెం ప్రాజెక్టు, ఏక రూపు దుస్తుల తయారీ పనుల పరిశీలన - అకాల వర్షాలకి రైతులు అప్రమత్తంగా ఉండాలి
- అమ్మ ఆదర్శ పాఠశాల సందర్శన



**కడెం,మే 24, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం ప్రాజెక్టు గేట్లకు మరమ్మత్తులు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం కడెం ప్రాజెక్టును ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు వద్ద జరుగుతున్న పనుల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు గేట్లకు మరమ్మత్తులను వర్షా కాలనకి మునుపే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణపై ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం కడెం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం డి ఆర్ డి ఏ వారి ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక బృందాల వారిచే సిద్ధం చేయబడుతున్న ఏకరూప దుస్తుల తయారీ పనులను ఆయన పరిశీలించారు. తరువాయి...4లో

## వ్యవసాయ రైతులు నకిలీ విత్తనాల బారినపడకుండా పటిష్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మే సూర్య మేజర్ న్యూస్**



నకిలీ విత్తనాల మూలంగా వ్యవసాయ రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ పర్యవేక్షణం నాణ్యమైన విత్తనాలనే అందించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. ఈ క్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశమందిరంలో జరిగిన నకిలీవిత్తనాలు, ఎరువుల విక్రయాలపై డీలర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎస్పీ సురేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఇంఛార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి క్రిష్ణారెడ్డితో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ, కాలంచెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుమందులు అమ్మితే సహించేది లేదని, పీడీ యాక్ట్ నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
తరువాయి... 3లో

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు

● జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, మే 24, సూర్య మేజర్ న్యూస్**



ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన ప్రతి లబ్దిదారుడికి అందేలా జిల్లా అధికార యంత్రాంగం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నోడల్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, రీజనల్ మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్ స్వామితో కలిసి అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి, జన్నారం మండలం తిమ్మాపూర్, తాండూర్ మండలం



మాదారం, లక్షెట్టిపేట మండలం గుల్లకోట, హాజీపూర్ మండలం దొనబండ గ్రామాలలో ప్రజల స్థితిగతులు,ప్రభుత్వ పథకాల అమలుపై కేంద్రం నుండి వచ్చిన ప్రత్యేక బృందం అసిస్టెంట్ సెక్షన్ అధికారులు పరిశోధించడం జరిగిందని,ఈ నేపథ్యంలో వారి నుండి పథకాల సంబంధిత వివరాలు, చేయవలసిన మార్పులు, తీసుకోవలసిన చర్యల వివరాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు.పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల ద్వారా మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొక్కలు నాటేందుకు జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను నర్సరీల ద్వారా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. తరువాయి...4లో

### సిఈఐఆర్ ద్వారా రెండు మొబైల్ లను బాధితులకు
## అప్పగింత నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

కొత్తూరి మధుకర్ గ్రామము కల్మల్పేట్,దురికే ప్రవీణ్ గ్రామము జాజులపేట్ జనవరి-2024లో సెల్ ఫోన్లు పోగొట్టు కొని నీల్వాయి పోలీస్ స్టేషన్లో సంప్రదించగా ,సిఈఐఆర్ పోర్టర్లో నమోదు చేసి ట్రేస్బులిటీ ఇన్ఫర్మేషన్ రాగా శుక్రవారం అట్టి ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న ఎడల పోలీస్ స్టేషన్లో సంప్రదించి గాని లేదా మీ దగ్గరలోని మీసేవ సెంటర్లో గానీ అట్టి ఫోన్కు సంబంధించిన వివరాలు,బాధితుని ఆల్టర్నేట్ నెంబర్ నమోదు చేసినట్లయితే ఫోన్ వెతికి పట్టుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం పంచకోవాలని అన్నారు.



## బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిని మూసి వేసేందుకు కుట్ర



బెల్లంపల్లి, మే 24, సూర్య మేజర్ న్యూస్:

బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో పెద్దలు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తామరి సూరిబాబు మరియు ఐ ఎన్ టి సి నాయకులు సిద్ధంశెట్టి రాజమొగిలి ఆధ్వర్యంలో బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ లో వార్డుల మూసివేత మరియు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంపై బెల్లంపల్లిలోని సింగరేణి రిటైర్డ్ కార్మికులకు మరియు ప్రస్తుతం పని చేస్తున్న సింగరేణి కార్మిక కుటుంబాలకు మద్దతుగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మరియు ఐఎన్టియుసి నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ కు పూర్వ వైభవం తీసుకురావాలని, అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా డాక్టర్లను నియమించాలని, అన్ని రకాల వైద్య పరికరాలను సమకూర్చాలని, వార్డ్ బాయ్స్ ను, అన్ని రకాల మెడికల్ సిబ్బందిని, అన్ని రకాల మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని ఎడల బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లి, బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్లో వైద్యులు చేస్తున్నటువంటి నిర్లక్ష్యాన్ని వివరించి, ఎమ్మెల్యే ద్వారా సింగరేణి యాజమాన్యానికి మరియు ప్రభుత్వం దృష్టికి బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ పరిస్థితి వివరించి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా, ఎమ్మెల్యే ద్వారా మేము అంతా కలిసి పనిచేస్తామని, బెల్లంపల్లి ఏరియాలోని సింగరేణి రిటైర్డ్ కార్మికుల కుటుంబాలకు మరియు ప్రస్తుతం పని చేస్తున్న కార్మికుల కుటుంబాలకే కాకుండా గతంలో ప్రైవేటు వ్యక్తులకు ఎలాగైతే వైద్య సదుపాయాలు చేసారో, అదేవిధంగా ప్రైవేట్ వ్యక్తులకు కూడా వైద్య సదుపాయం బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ లో అదే విధంగా ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి మరియు సింగరేణి యాజమాన్యానికి తెలియజేసి తప్పకుండా సదుపాయం అందే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు మల్లారపు చిన్నరాజు, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, జిల్లా జనరల్ సెక్రెటరీ గెల్లి జయరాం, నాయకులు అమానుల్లా ఖాన్, బాకం మల్లేష్, రాజరత్నం, దుబాష్ వెంకటస్వామి, సింగ్ ఆదే, మత్తమారి జగన్, పోతురాజుల శ్రీనివాస్, బాబర్ ఖాన్, గజ్జల, గాదం రమేష్, కలువల చంద్రయ్య, కృష్ణమోహన్, అల్లం కిషన్, వాజిద్ ఖాన్, మీస నారాయణ, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిర్పూర్ కార్ అత్రం వారి పెర్సపెన్ ఉత్సావాలు

జైనూర్, మే 23 ,సూర్య మేజర్ న్యూస్

సిర్పూర్ యూ మండల కేంద్రంలో రెండు రోజులుగా ఆత్రం వారి పెర్సపెన్ సంస్కృతి సంప్రదాయలతో ఘనంగా నిర్వహించారు .పూర్వనుంచి వస్తున్న ఆచారంతో పెద్ద దేవుడు ఉత్సవాలు మొదటి రోజు ప్రారంభమయ్యాయి. గ్రామంలో పెద్ద దేవుడికి ఊరేగింపు చేసి ,మొక్కులు చెల్లించారు. అనంతరం మరుసటి రోజు మహాగం శివారు బుగ్గ జలపాతంలో ఆత్రం వారి పెద్ద దేవుడికి గంగాస్నానం చేశారు. ఆత్రం వంశ పెద్దలు ప్రత్యేక పూజలు చేసి ,గ్రామంలో సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కటోడ లింబరావు, ఆత్రం బల్వంత్ రావు పటేల్, శ్రీరావు బాగవంత్ రావు ,జ్యోతిరాం ,ఆత్రం వంశ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.



## తునికి ఆకు సేకరణలో ఆదివాసీలు బిజీబిజీ

ఇంద్రవెల్లి,మే 24, సూర్య మేజర్ న్యూస్:



తునికి ఆకు సేకరణలో ఆదివాసీలు బిజీ బిజీగా ఉంటూ మంచి ఉపాధి పొందుతున్నారు. వేసవికాలంలో వ్యవసాయ పనులు లేకపోవడంతో తునికి ఆకు సేకరణే ప్రధాన ఆదాయ వనరు. తెల్లవారుజామున అడవికి వెళ్లి తునికి ఆకు సేకరించి ముటల్లో ఇంటికి తరలిస్తారు. ఇంటి,నిడలో పట్టున కుటుంబ సభ్యులతో కలిసి యాభై ఆకులను ఒక కట్టగా కట్టి వాటిని కల్లలపై



విక్రయిస్తారు.అటవీ శాఖ కొనుగోలు చేసిన యాభై ఆకుల కట్టలను ఎండబెట్టి పదకొండు వందల కట్టలను ఒక స్టాండార్ బ్యాగుగా నింపి గుత్తేదారుకు అప్పగిస్తుంది. ఇలా దాదాపు మండలంలోని 600వందల గిరిజన కుటుంబాలు మంచి ఉపాధి పొందుతున్నారు.కూలీలు ఆకు సేకరణలో రోజుకు ఒక్కొక్క కుటుంబం సుమారు రూ వేయ్యి నుండి పదిహేను వందల రూపాయలు సంపాదిస్తున్నారు. ఇరవై రోజుల ఉపాధి దొరకడంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎక్సైజ్ సూపరిండెంట్‌ను కలిసిన మండల గౌడ సంఘం సభ్యులు

లక్ష్మణచాంద,మే 24,సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని గౌడ సంఘం సభ్యులు శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఎం.ఏ. రజాక్ ను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు ఈ ఎస్ సి ఐ సింధును కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు వేణు గౌడ్, గంగాధర్ గౌడ్, రమణ గౌడ్, రాజా గౌడ్, రాజేశ్వర్ గౌడ్ సంఘ సభ్యులు, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.



## నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

లక్ష్మణ చాంద,మే 24,సూర్య న్యూస్

నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను దుకాణ యజమానులు రైతులకు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం లక్ష్మణచాంద మండల కేంద్రంతో పాటు పీచర గ్రామంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం షాపులో రికార్డులను పరిశీలించారు. ఆయనతోపాటు స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఉన్నారు.

## రైతులు విత్తనాల కొనుగోలు పై అప్రమత్తంగా ఉండాలి

ఇంద్రవెల్లి,మే 24, సూర్య మేజర్ న్యూస్:

లైసెన్స్ కలిగి ఉన్న ఫెర్టిలైజర్ దుకాణంలో మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మల్లేష్, నవతేజ్ లు సూచించారు. శుక్రవారం మండలంలోని పిట్టబొంగరం,దస్నపూర్, డొంగర్ గావ్ గ్రామాల్లో రైతులకు సలహా సూచనలు అందిస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేస్తే వారిపైన కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీని చూసుకోవాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా నకిలీ విత్తనాలను విక్రయిస్తే తమకు సమాచారం తెలియజేయలన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి మంచి దిగుబడులు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి జాదవ్ హితేష్ ,పేందుర్ రాము,కుద్మేత జ్ఞానేశ్వర్, పెందూర్ దేవరావ్, ప్రభు, మడవి శేషరాయన్ కోవ రమేష్,శంకర్,భూపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువత పై ఉంది

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్, మే 23 ,సూర్య మేజర్ న్యూస్

ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ను నేటి యువత పై ఉందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని కొత్తగూడా గ్రామంలో 'భావె మహినా' సందర్భంగా ఆత్రం పరివార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పెర్సపెన్ లకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఆదివాసీలు ప్రకృతిని దైవంగా భావించి ఎంతో నియమ నిష్టలతో పూజలు చేసి తమ సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను యావత్ ప్రపంచానికి చాటి చెప్పడం జరుగుతుందని పేర్కొన్నారు. నేటి యువత సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోతున్నారన్నారు. తమ ముత్తాతల కాలం నుంచి ఆచరిస్తున్న సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఎంతైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్రం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఓసిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



శ్రీరాంపూర్, మే 24, సూర్య మేజర్ న్యూస్:

ఓసిపి కార్మికుల సమస్యలు, కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో బ్రాంచ్ నాయకులతో కలిసి శుక్రవారం



ఎస్ఆర్పి ఓసీపీని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఓసీపీలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.ఐఎన్టియుసి ఎప్పుడు కార్మికుల పక్షాన ఉంటుందని, ఓసిపిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పైన కాంట్రాక్టర్లు పని ఒత్తిడి చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని కాంట్రాక్టర్లు తమ విధానాన్ని మార్చుకోవాలని, లేనిపక్షంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని అన్నారు. కాంట్రాక్టర్లు, కాంటాక్ట్ కార్మిక వ్యతిరేక విధానాలపైన కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ కి అలాగే ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.కార్మికులకు మెరుగైన క్యాంటీన్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రెస్ట్ హాల్ ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఓసిపిలో డస్ట్ రాకుండా చూడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కేంద్ర ఉపాధ్యక్షులు కలవేన శ్యామ్,మైనింగ్ స్టాఫ్ కేంద్ర నాయకులు తిరుపతి రాజు, ఏరియా కార్యదర్శులు శీలం చిన్నయ్య, కాల్వ శ్రీనివాస్,తొకల వెంకటస్వామి,చందుమోహన్ ఎం.సుధాకర్ మారుతి ఓసిపి ఫిట్ సెక్రెటరీ బలుముల జాన్సన్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోను మహోపకారం

### - ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి

శ్రీరాంపూర్, మే 24, సూర్య మేజర్ న్యూస్

శ్రీరాంపూర్ ఆర్కే 8 కాలనీలో ని ఎస్ డి 137లో నివసించే సింగరేణి మాజీ ఉద్యోగి, పోతునూరి సత్యనారాయణ (80) శుక్రవారం ఉదయం 11గంటలకు అనారోగ్యంతో మరణించారు. వెంటనే విషయము తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌదవరపు లింగమూర్తి ద్వారా నేత్రాలను దానం చేసిన కుమారుడు శ్రీనివాస్ కోడలు స్నేహలత, కుటుంబ సభ్యులను అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.



## గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తా

### - ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు

కడెం,మే 24,సూర్య మేజర్ న్యూస్

కడం మండలంలోని దోస్తనగర్,లక్ష్మీపూర్, నవాబ్ పేట్, అంబరిపేట,పాండవపూర్, ఉప్పరీగూడెం, బెల్లాల్, చిట్యాల, చిట్యాల గోండుగూడా,ఎల్లగడప,పాతమద్దిపడగ,లింగాపూర్ తదితర గ్రామాలలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విస్తృతంగా పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమై గ్రామాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆ సమస్యల



పరిష్కారం కోసం కృషి చేస్తమన్నారు. ఈదురు గాలులతో ఉట్నూర్ నుండి కడం మీదుగా వెళ్ళే రహదారిపై నెలకొరిగిన చెట్లను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంబరిపేట్ గ్రామంలో వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పంటలను పరిశీలించారు.రైతులు అందోలనా చెందొద్దని,తడిసిన ధాన్యన్ని



ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. అనంతరం వివిధ గ్రామాలలో పలువురిని పరామర్శించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేకుల్ వార్ శుభం గౌడ్ ను సన్మానించిన మోకు దెబ్బ రాష్ట్ర కమిటీ

ఇంద్రవెల్లి,మే 24, సూర్య మేజర్ న్యూస్

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన యుపిఎస్సి పరీక్షల్లో ఇటీవల 790 ర్యాంక్ సాధించి ఐఏఎస్ గా సెలెక్ట్ అయిన శుభం గౌడ్ ను వారి తల్లితండ్రులను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌ డ సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సా గౌధ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన ఆయన ఐఏఎస్ సాధించడం అభినందనీయమని ,బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఒక మంచి ఆదర్శమని కొనియాడారు.శుభం చిన్న తనం నుండి ఐఏఎస్ సాధించాలన్న కోరిక మేరకు తల్లితండ్రులు ఆదిశగా సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులను అభినందించారు.మునుముందు మరిన్ని ఉన్నత స్థాయి పదవులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపతి లింగ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బాలసాని నారాయణ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఎక్కులగారి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు రంగు శ్రీనివాస్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంజత్ పాషా కు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు

కెరమెరి,మే 24, సూర్య మేజర్ న్యూస్

కెరమెరి మండలంలోని మండల పంచాయతీ అధికారిగా కొనసాగుతున్న అంజత్ పాషా కు మండల పరిషత్ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న కృష్ణారావు వైద్య పరమైన కారణాలచే సెలవు పై వెళ్లారు

## వ్యవసాయ రైతులు నకిలీ విత్తనాల బారినపడకుండా పటిష్టమైన చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

మొదటి పేజీ తరువాయి...

నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మకుండా వ్యవసాయ శాఖ





అధికారులు నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని అన్నారు. ప్రతి షాపు ముందు ఎరువులు, విత్తనాల ధరల పట్టిక వివరాలను ఉంచాలన్నారు. డీలర్ షాప్ లైసెన్స్ వివరాలను ప్రదర్శించాలని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ విత్తన కార్పోరేషన్తో చర్యలు చేపడుతామని, విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన తగిన రశీదును తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాల విక్రయాల వల్ల రైతులు నష్టపోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువుల నిల్వల వివరాలను రోజువారీగా రిజిస్టర్లో పొందుపరచాలని చెప్పారు. రైతులు విత్తనాలు ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, ఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుండి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, పోలీస్ టాస్కోర్స్ అధికారులు సమన్వయం చేసుకుని జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలు అరికట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణాధికారులు, డీలర్లు, ఫెర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ మండలం చారిగాం శివార్లలో అక్రమ మట్టి తవ్వకాలపై మైనింగ్ ఏ. డి గంగాధర్ రావుకు ఫిర్యాదు చేసిన కాగజ్ నగర్, ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు

ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మే సూర్య మేజర్ న్యూస్

కాగజ్ నగర్లోని చారిగాం శివారులో అక్రమ మైనింగ్ స్థలంలో వార్తా సేకరణకు వెళ్లిన జర్నలిస్ట్ తిరుపతి పై మైనింగ్ నిర్వాహకుడు ఖలీం,అతని అనుచరులు దాడి చేశారని,ఆ స్థలంలో మట్టి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా, లేకుంటే విచారణ జరిపి మైనింగ్ నిర్వాహకుడు ఖలీం పై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.స్పందించిన మైనింగ్ ఏడి గంగాధర్ రావు మాట్లాడుతూ కాగజ్ నగర్ ప్రాంతంలో మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, పట్టా భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టినా ఖచ్చితంగా తమ శాఖ అనుమతులు ఉండాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సి హెచ్ సురేష్, కోశాధికారి సురేష్, సభ్యులు మహేష్, ప్రకాష్ గౌడ్, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

దుస్తుల తయారీని నాణ్యవంతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు, అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులు ధాన్యాన్ని త్వరగా అమ్మేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే దానికి సంబంధించిన ట్యాబ్ ఎంట్రీని కచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించేందుకు వీలుగా సరిపడినన్ని లారీలు, కూలీలను అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైతుల ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు వీలుగా సరిపడినన్ని టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం కడెం మండలంలోని సారంగాపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల



పనులన్నీ అత్యంత పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యమైన వస్తువులను మాత్రమే ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమాలలో డీఈఓ రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఈ ఈ శంకరయ్య, సివిల్ సప్లయిస్ డిఎం శ్రీకళ, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ పండ్ల వినియోగంతో ఆరోగ్యం

### - సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మే సూర్య మేజర్ న్యూస్**

ప్రతి సీజన్‌లో లభించే పండ్లను తినడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ–ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ గృహాలు, వేసవి క్రీడా శిబిరాలలో విద్యార్థిని విద్యార్థులకు కార్బైడ్ వినియోగం



లేకుండా సహజ సిద్ధంగా పండిన మామిడి పండ్లను సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఉద్యాన నర్సరీల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. కార్బైడ్ రహిత మామిడి పండ్లు తినడం ద్వారా ఎలాంటి దుష్ఫలితాలు ఉండవని, ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఉద్యాన నర్సరీలలో సహజ సిద్ధంగా పండించిన మామిడి పండ్లను ఉట్నూర్, ఇంద్రవెల్లి, ఆదిలాబాద్, కాగజ్ నగర్‌లలో ఉన్న పోస్ట్ మెట్రిక్ గృహాలలోని విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా అందించడం జరుగుతుందని,



ఉద్యాన అధికారి జి. సందీప్ కుమార్, ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న ఎ.టి.డి.ఓ.ల సమన్వయంతో పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఉట్నూర్, ఆసిఫాబాద్ లలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరాలలోని విద్యార్థిని విద్యార్థులకు కూడా మామిడి పండ్లు జిల్లా క్రీడా అధికారి పార్థసారధి పర్యవేక్షణలో సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. మొదటిసారి విద్యార్థులకు ఆరోగ్యకరమైన మామిడి పండ్లు అందించడంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఉద్యాన అధికారి గుడిమళ్ళ సందీప్ కుమార్, జిల్లా క్రీడాధికారి పార్థసారధి, హెచ్. ఎన్. టి. సి. సిబ్బంది సుధీర్ కుమార్,అర్పిత,పూజ,సాయిరాజ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మొదటి పేజీ తరువాయి...

అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు మరింత చురుకుగా ఉండేందుకు ప్లేస్కూల్ తరహాలో ఏర్పాటు చేస్తే బావుంటుందని కేంద్ర బృంద



సభ్యులు తెలుపగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, అత్యవసర, మరమ్మత్తుల సమయాలలో తప్ప నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని, మిషన్ భగీరథ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం పైప్లైన్లను విస్తరించి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లయితే మరిన్ని పనులు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి, మరమ్మత్తు పనులను చేపట్టి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలకు అధిక మొత్తంలో వేతనాలు అందించడంతో పాటు వైద్యం, ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యుత్ సౌకర్యం లేని అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోలార్ పవర్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లాలోని ఉప కేంద్రాల కొరకు స్వంత భవనాలు సిద్ధం చేయడం జరుగుతుందని, ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల నిరుపేదలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో గృహ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత క్రీడా రంగంలో రాణించేందుకు ప్రోత్సాహకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పూర్తి స్థాయిలో వినియోగం జరుగుతోందని తెలిపారు. ప్రజల స్థితిగతులు, ప్రభుత్వ పథకాల అమలుపై కేంద్ర బృందం పరిశోధించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ పథకాలు మరింత పకడ్బంధీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో జిలుగు విత్తనాల పంపిణీ



**లక్ష్మణ చాంద, మే 24,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో పిఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం 60 శాతం సబ్సిడి పై జీలుగా విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు లక్ష్మణ చాంద వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. రైతులు తమ వెంట పట్టా పాస్ బుక్ ను తీసుకొని రాగలరని అన్నారు. ఒక బస్తా ధర 1116 రూపాయలు ఉన్నదని 2.5 ఎకరానికి ఒక బస్తా చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## దుర్వాసన భరించలేక పోతున్నాం మహాప్రభో

**శ్రీరాంపూర్, మే 24, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణ పరిధిలోని 11 వ వార్డు ఎస్ ఎల్ ఆర్ కాలనీ నుండి వెలువడుతున్న వ్యర్థ పదార్థాలతో, అందులోని దుర్వాసనతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సింగరేణి ఫంక్షన్ హాల్ లో పలు శుభకార్యాలకు అద్దెకు ఇస్తూ అద్దె వసూలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం, వ్యర్థ పదార్థాలను నిర్వీర్యం చేయడంలో అలసత్వం వహిస్తుందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. శుభకార్యాలు ముగిసిన తరువాత మిగిలిపోయిన తినుబండారాలను ఫంక్షన్ నిర్వాహకులు, ఫంక్షన్ హాల్ నుండి ఎస్ ఎల్ ఆర్ కాలనీకి వచ్చే కాలువలోకి వదిలి వేస్తున్నారు, అవి నిండిపోవడంతో రోడ్డుమీదికి వస్తున్నాయి. దీనితో దుర్వాసనతో పాటు అందులో తిరిగే పందులు, దోమల వల్ల కాలనీవాసులకు ఇబ్బందులు వస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పలు వ్యర్థ పదార్థాలను కాలనీవాసులకు దూరంగా వదిలేయాలని డిమాండ్ చేస్తున్నారు.





## పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గ నియామకం

**మందమర్రి టౌన్, మే 24, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ నూతన పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్, కోశాధికారి బూర్ల రాజ్ కుమార్ లు



తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ప్రెస్ క్లబ్‌లో క్లబ్ పూర్తిస్థాయి కమిటీని నియమించిన అనంతరం ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. నూతన నియామక కార్యవర్గంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా వాసాల లింగయ్య, కొక్కుల సారంగపాణి, జాడి ముకుందం, గౌరవ అధ్యక్షులుగా తేళ్ల విజయ్ కుమార్, మాదాసు కుమారస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా తులసీ శ్రీనివాస్, కుర్రె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి నరేష్, సకినాలు శంకర్, సయ్యద్ వజీర్, పల్లె సమ్మయ్య, సంయుక్త కార్యదర్శులుగా కున్సోత్ సంపత్, కుమ్మరి రమేష్, ప్రచార కార్యదర్శులుగా ఎండి హుస్సేన్, మర్రి దేవేందర్, జాడ క్రాంతికుమార్, కార్యవర్గ సభ్యులుగా మర్రి శ్రీకాంత్, ఎండి అక్బర్, చిలుక సంజీవ్, ఇప్ప వెంకటేష్, క్లబ్ ఇంచార్జ్ గా శ్రీ రామోజు సంతోష్ చారీ లు నియమకమయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఖిలా వనపర్తి లక్ష్మీ నరసింహా స్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ

**మందమర్రి టౌన్, మే 24, సూర్య మేజర్ న్యూస్.**

ధర్మారం మండలం ఖిలా వనపర్తి లక్ష్మీనరసింహస్వామిని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీగా తనను పార్లమెంట్ ప్రజలు తనను గెలిపిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ గా గెలుపొందిన అనంతరం పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని తెలిపారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమల్లోకి వచ్చాయని, కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, మందమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు నీలయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల అంజి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిద్ధం జనార్ధన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ కు ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సన్మానం

**మందమర్రి టౌన్, మే 24, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను ప్రజాసేవా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పట్టణ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానించారు. శుక్రవారం సొసైటీ సభ్యులు పట్టణ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గాండ్ల సంజీవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, పట్టణ అధ్యక్షుడు నదిపటి రాజుకుమార్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, సభ్యులు సునార్కర్ రాంబాబు, జావిద్ ఖాన్, సుందర్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తింపు పత్రం ఇవ్వండి

### - లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఏఐటీయూసీ నాయకులు

**మందమర్రి టౌన్, మే 24, సూర్య మేజర్ న్యూస్.**



సింగరేణిలో గత సంవత్సరం డిసెంబర్ 27న నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ యూనియన్ విజయం సాధించిందని, కానీ నేటి వరకు గుర్తింపు పత్రాన్ని యాజమాన్యం ఇవ్వలేదని, ఇప్పటికైనా గుర్తింపు పత్రాన్ని అందజేయాలని, లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో



ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం కేకే 5 గని కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నాణ్యమైన చేతి గ్లౌజులు, బూట్లు ఇవ్వాలన్నారు. పాలచెట్టు ఎంవిటిసి నుండి గని వరకు సిమెంట్ రోడ్డు మంజూరు చేపించడం జరిగిందనీ, పనులు కూడా ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేంలాల్, షిఫ్ట్ ఇంచార్జ్ గోవిందుల రమేష్, కమిటీ సభ్యులు ఎస్ కొండయ్య, గుమ్మడి సంపత్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ బానోత్ నాగేశ్వరరావు, నాయకులు భూక్యా రాజేందర్, రాజ్ కుమార్, హేమచంద్, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపకార వేతన పరీక్షల్లో ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**మందమర్రి టౌన్, మే 24, సూర్య మేజర్ న్యూస్.**



8వ తరగతి చదివే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్- మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షల్లో మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు 10 మంది ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ జయ కృష్ణారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫలితాలతో జిల్లాలోనే పట్టణ ఆదర్శ(మోడల్) పాఠశాల వరుసగా రెండవసారి ద్వితీయ స్థానంలో నిలిచిందని, ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి యేడు మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) స్కీం క్రింద పన్నెండు వేల రూపాయల ఉపకార వేతనం నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఉపకార వేతనానికి ఎంపికైన వారిలో బి శ్రీనిత్ వర్మ, కే దీక్షిత్, కే సిద్ధార్థ, ఈ హర్ష శ్రీ, బి సాత్విక్ వర్మ, ఎన్ హారిక, ఎస్ హర్షవర్ధన్, ఎండి చాహత్, ఎస్కె అభినా ఫిర్దోస్ లు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులను, అదనపు తరగతులు నిర్వహించి మంచి మార్కులు రావడానికి కృషి చేసి ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ జయ కృష్ణారెడ్డి అభినందించారు.

### బెల్లంపల్లిలో కృషి విజ్ఞాన కేంద్రాల

## స్వర్ణోత్సవ ముగింపు వేడుకలు

### - ఆధునిక వ్యవసాయ సాంకేతికతను పల్లె పల్లెకు విస్తరింపచేస్తాం- ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కోట శివకృష్ణ




**బెల్లంపల్లి, మే 24, సూర్యా మేజర్ న్యూస్:**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లిలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పడి 50 వసంతాలు పూర్తి చేసుకున్నందున, దానిని పురస్కరించుకొని ఈనెల 22న ప్రారంభమైన స్వర్ణోత్సవ



వేడుకలు ఈరోజుతో ముగింపు దశకు చేరుకుందని కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అటారి వ్యవసాయ సాంకేతిక అనుప్రయోగ పరిశోధన సంస్థ జోన్ – 10 క్రింద తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఏర్పాటు చేసిన మొత్తం 71 కృషి విజ్ఞాన కేంద్రాలకు అదనంగా మరిన్ని కృషి విజ్ఞాన కేంద్రాలు రాబోతున్నాయని, ఆధునిక వ్యవసాయ సాంకేతికతను పల్లె పల్లెకు విస్తరింపచేసేలా మరింత ప్రణాళికతో ముందుకు సాగుతామని, తదనుగునంగా రైతులకు వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో పరిజ్ఞానాన్ని పెంపొందించి పంట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి రైతుల యొక్క ఆర్థిక పురోగాభివృద్ధి పెంపొందిస్తామని తెలియచేశారు. ప్రస్తుత తరుణంలో వివిధ పంటల్లో నాణ్యమైన విత్తనాల ఎంపికలో పాటించవలసిన మెలకువలైన అవగాహన కల్పించి విత్తన శుద్ధి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి రైతు వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ద్వారా లబ్ధిపొందిన రైతుల అనుభవాలను తెలుసుకుని స్వర్ణోత్సవ కాగడను రైతుల సమక్షంలో ప్రదర్శించారు, తదనంతరం స్వర్ణోత్సవ టార్చ్ ని కృషి విజ్ఞాన కేంద్రం, ఆదిలాబాద్ కి అందజేయడం జరుగుతుందని తెలియచేశారు.కార్యక్రమంలో భాగంగా రైతులకు మేలైన కంది విత్తనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ప్రియసుగంధి, డా. తిరుపతి, డా. స్రవంతి, శ్రీ. నాగరాజు, బోధనేతర సిబ్బంది మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సోనియమ్మ ను విమర్శించే అర్హత కిషన్ రెడ్డికి లేదు

### - కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్

**ఖానాపూర్ రూరల్,మే 24,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సోనియమ్మను విమర్శించే అర్హత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆనాటి యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ దన్నారు కిషన్ రెడ్డి సోనియా గాంధీ గురించి మాట్లాడడం సరైదనికాదన్నారు.



సూర్య www.suryaa.com

శనివారం 25 మే 2024

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణి పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**నిర్మల్ ,మే 24, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీకి తీసుకుంటున్న చర్యల పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఏకరూప దుస్తుల పంపిణీకి జిల్లా లో అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా తరగతుల వారీగా జూన్ 12న ప్రతి విద్యార్థికి ఉచితంగా జత ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 52,264 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని అందులో బాలికలు 28,319, బాలురు 23,945 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటికే మండలాల వారీగా ఏకరూప దుస్తుల క్లాత్ ను పంపిణి చేయడం జరిగిందని, మునిసిపాలిటీలలో మెప్మా, గ్రామీణ ప్రాంతాలలో డిఆర్డిఓ ఆధ్వర్యంలో ఎస్.ఎచ్.జి మహిళలతో దుస్తులను కుట్టించడం జరుగుతున్నదని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు స్టిచ్చింగ్ సెంటర్లను పర్యవేక్షించి రిపోర్టులను అందజేయాలని సూచించారు. అనంతరం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటివరకు స్టిచ్చింగ్ సెంటర్లు, కుట్టిన దుస్తుల సంఖ్య తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రత్నకల్యాణి, డీఈ ఓ రవీందర్ రెడ్డి, డీఆర్డీఓ విజయలక్ష్మి, జడ్పి సీఈఓ గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ బాబురావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, మనోహర్, మెప్మా పిడి సుభాష్, అధికారులు, ఎం ఈ.ఓలు, ఎపిఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం నిర్వహించిన ఆంజనేయులు

**లోకేశ్వరం,మే 24,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ఫుడ్ బ్యాంక్ చైర్మన్ ఎం.ఆంజనేయులు ఆధ్వర్యంలో భైంసా పట్టణ సరిహద్దు మండలంలోని వానల్ పాడ్ సరిహద్దులలో ఇటుక బట్టిలలో పనిచేస్తున్న నిరుపేదలకు,కార్మికులకు దాదాపు 130 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భైంసా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అనాధల ఆకలిని తీరుస్తున్న ఆంజనేయులును భైంసా మండల ప్రజలు అభినందిస్తున్నారు.



# కడెం ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తులు పకడ్బందీగా పూర్తి చేయాలి

**- కడెం ప్రాజెక్టును ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్**

**నిర్మల్ ప్రతినిధి ,మే 24, సూర్య మేజర్ న్యూస్**

కడెం ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తులు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కడెం ప్రాజెక్టును ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు వద్ద జరుగుతున్న పనుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలనకి మునుపే గేట్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. గత వర్షాకాలంలో గేట్లు తెరుచుకోకపోవడం వల్ల చాలా ప్రమాదకర పరిస్థితితులు ఏర్పడ్డాయని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. ఇదే సమయంలో పనుల నిర్వహణపై ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

మహిళా స్వయం సహాయక బృందాల వారిచే సిద్ధం చేయబడుతున్న ఏకరూప దుస్తుల తయారీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. అనంతరం కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం డి ఆర్ డి ఏ వారి ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక బృందాల వారిచే సిద్ధం చేయబడుతున్న ఏకరూప దుస్తుల తయారీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని తెలిపారు. దుస్తుల తయారీని నాణ్యవంతంగా చేపట్టాలని ఆదేశించారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఆ తర్వాత కడెం మండలంలోని లింగాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులు ధాన్యాన్ని త్వరగా అమ్మేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే దానికి సంబంధించిన ట్యాబ్ ఎంట్రీని కచ్చితంగా పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు వీలుగా సరిపడినన్ని లారీలు, కూలీలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతులందరూ ధాన్యాన్ని ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా శుభ్రపరిచే విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మాత్రమే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైతుల ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు వీలుగా సరిపడినన్ని టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యపు సంచుల్లో కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు



లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్

అనంతరం కడెం మండలం సారంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్నీ అత్యంత పారదర్శకంగా చేపట్టాలని, నాణ్యమైన వస్తువులను మాత్రమే ఉపయోగించాలన్నారు. పనులు ప్రారంభించడానికి ముందు, పనులు పూర్తయిన తర్వాత ఫోటోలతో కూడిన వివరాలను అందజేయాలని సూచించారు. మరుగుదొడ్ల మరమ్మత్తులు, విద్యుత్, స్లాబ్, గ్రిల్స్ ఏర్పాటు, పెయింటింగ్స్, ఇతర పనులు పరిశీలించారు. జూన్ 5 వ తేదీ లోపు అన్ని పనుల్ని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో నీటిపారుదల శాఖ ఈ ఈ విఠల్, డీఈఓ రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఈ ఈ శంకరయ్య, సివిల్ సప్లయిస్ డిఎం శ్రీకళ, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రేకుల్ వార్ శుభం గౌడ్ ను సన్మానించిన మోకు దెబ్బ రాష్ట్ర కమిటీ

**ఇంద్రవెల్లి,మే 24, సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన యుపిఎస్సి పరీక్షలో ఇటీవల 790 ర్యాంక్ సాధించి ఐఏఎస్ గా సెలెక్ట్ అయిన శుభం గౌ డ్ ను వారి తల్లితండ్రులను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌ డ సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సా గౌఢ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన ఆయన ఐఏఎస్ సాధించడం అభినందనీయమని ,బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఒక మంచి ఆదర్శమని కొనియాడారు. శుభం చిన్న తనం నుండి ఐఏఎస్ సాధించాలన్న కోరిక మేరకు తల్లితండ్రులు ఆదిశగా సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులను అభినందించారు. మునుముందు మరిన్ని ఉన్నత స్థాయి పదవులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపతి లింగ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బాలసాని నారాయణ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఎక్కులగారి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు రంగు శ్రీనివాస్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**కడెం,మే 24, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం మైసంపేట్ గ్రామానికి చెందిన పెంద్రం అమృత రావు మరియు అడ నాగోరావు ఇద్దరు గురువారం రోజున మైసంపెట్ నుండి గాదిగూడ మండలం, ఆదిలాబాద్ జిల్లా కి జంగుబాయి దేవుడు దగ్గరకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో ఉడుంపూర్ గ్రామ శివారులో బైక్ ను నడుపుతున్నా నాగోరావ్ నిర్లక్ష్యంగా, ఆతి వేగంగా , ఆజాగ్రత్తగా బైక్ ని డ్రైవ్ చేయడం వలన, ఈదురు గాలులకు రోడ్డుపై పడివున్న చెట్టును నాగోరావు గమనించక, చెట్టుకి ఢీ కొట్టగా, వెనుకాల కూర్చున్న పెంద్రం అమృత రావు బైక్ పై నుండి కింద పది తలకి తీవ్ర గాయం కాగా, ఉట్నూర్ డాక్టర్ సలహ మేరకు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శుక్ర వారం రోజున పెంద్రం అమృత్ రావు మృతి చెందినాడు అని మృతుడి భార్య పేంద్రం రుక్మాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కడెం ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

# విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**కెరెమెరి,24మే,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైనూర్ మండలం ఒడ్డెరవాడ, గౌరికొలాంగూడ గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, కెరమెరి మండలం చౌపంగూడ, రాంనగర్ గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో వచ్చే విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యేలోగా పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తు పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ పనులతో పాటు తరగతి గదుల మరమ్మత్తులు, బాలికల కొరకు ప్రత్యేకంగా మూత్రశాలలు పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాలను సందర్శించారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు సిద్ధం చేయాలని, ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తే మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు



కుట్టు కేంద్రాలను పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, అదనపు ప్రాజెక్టు అధికారులు, మండల విద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 మే సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి సంస్థ పరిధిలోని జిల్లాలో గల ఉపరితల గనులలో కార్మికుల సంక్షేమం, రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను పెంపొందించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని తిర్యాణి మండలం



ఖైరిగూడ ఉపరితల గని ప్రాజెక్టును జనరల్ మేనేజర్ నరేందర్, ప్రాజెక్టు అధికారి సత్యనారాయణలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి ఎంతో చరిత్ర కలిగిందని, ఎప్పటికప్పుడు సాంకేతికంగా అధునాతన పరికరాలతో బొగ్గు ఉత్పత్తిని పెంచడం జరుగుతుందని, ఇదే క్రమంలో కార్మికుల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంతో పాటు కార్మికుల సంక్షేమానికి అవసరమైన రక్షణ పద్ధతులను అవలంబించాలని, సింగరేణి రెస్క్యూ బృందాలను అప్రమత్తం చేస్తూ గనులలో ఎక్కడ ప్రమాదాలకు తావు లేకుండా పనులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దెబ్బటీ సాయి చరణ్ నియామకం

**బెల్లంపల్లి, మే 24, సూర్య మేజర్ న్యూస్:**


మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా బెల్లంపల్లి పట్టణం లోని 2 వ వార్డు కన్నాలబస్తి కి చెందిన దెబ్బటి సాయిచరణ్ నియమితులయ్యారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి శుక్రవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సాయి చరణ్ కు నియామకపు లేఖను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో,పార్టీ అనుభంద సంఘాల్లో అధిక ప్రాధాన్యతనిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సాయి చరణ్ జిల్లాలో సంఘం పటిష్టత కొరకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్, కంకటి శ్రీనివాస్, దావ రమేష్, దెబ్బటి రమేష్, దావ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల చెక్కు అందజేత

కాసిపేట,మే 24,సూర్య మేజర్ న్యూస్ :

కాసిపేట మండలంలోని లంబాడితండా (కె) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినా బోడ శంకర్ అను వ్యక్తి ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. అతనికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వంతో ఉన్నందున ఇన్సూరెన్స్ కింద రూ.2 లక్షలు రూపాయలు మంజూరు అయినటువంటి చెక్కును బోడ శంకర్ సతీమణి బోడ శారదకు పల్లె చంద్రయ్య, కొండబత్తుల రాంచందర్ లు అందించారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని, అలాంటి కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చింతల భీమన్నా, బానోత్ రాజేష్, మదన్ లాల్, రాజు, గోపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ఇద్దరు మృతి



**కాసిపేట,మే 23,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని వేంకటాపూర్ గ్రామానికి చెందిన పెంద్రం చిలుకు,కొట్నాక గణేశులు కొండాపూర్ నుండి వెంకటపూర్ కు బుధవారం రాత్రి మోటర్ సైకిల్ పై వెళుతుండగా వెంకటాపూర్ నుండి మల్లెపల్లి వైపు ట్రాక్టర్ నడుపుకుంటూ వస్తున్న జుగునాక యశ్వంత్ అజాగ్రత్తగా నడుపుకుంటూ మోటార్ సైకిల్ పైన వెళ్తున్న వారికి ఢీ కొనగా పేంద్రం చిలుకు అక్కడికక్కడే చనిపోగా, కొట్నాక గణేష్ ను 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. చిలుకు కొడుకు పెంద్రం వినోద్ పోలీసులకు పిర్యాదు చేయగా హెడ్ కానిస్టేబుల్ పున్నం చందు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఫిర్యాదుల పరిష్కారం, సమాచార మార్పిడి వేదికగా ఔట్రీచ్ ప్రోగ్రామ్ ఉద్యోగుల భవిష్య నిధి

## - భవిష్య నిధి సంస్థ అసిస్టెంట్ కమీషనర్

**మంచిర్యాల,మే 24, సూర్య మేజర్ న్యూస్ :**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఔట్రీచ్ ప్రోగ్రామ్ ఫిర్యాదుల పరిష్కారం, సమాచార మార్పిడి వేదికగా పని చేస్తుందని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ అసిస్టెంట్ కమీషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని అన్ని జిల్లాలలో ప్రతి నెల 27వ తేదీన (సెలవుదినం అయితే మరుసటి రోజు) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, నిర్మల్ కార్యాలయ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో ఈ నెల 27వ తేదీన ఉదయం 9 గం?ల నుండి సాయంత్రం 5.45 గం.ల వరకు మంచిర్యాల పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సభ్యులు, కార్మిక సంఘాలు, యజమానుల సంఘాలు వారి ఫిర్యాదులను పరిష్కరించుకోవడానికి, సూచనలు తెలుసుకోవడానికి జిల్లా అవగాహన శిబిరం, ఔట్ రీచ్ ప్రోగ్రామ్కు హాజరు కావాలని, తద్వారా సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుందని, సభ్యులు తమ ఫిర్యాదులను జిల్లా కార్యాలయ ఈ-మెయిల్ do.nirmal@epfindia.gov.in కు పంపించి నమోదు చేసుకోవచ్చని తెలిపారు.